నల్లగొండ సభకు తరలిరావాలి

- బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- 'చలో నల్లగొండ' వాల్‌పోస్టర్ విడుదల

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, జడ్పీటీసీ అనురాధ తదితరులు

ఆమనగల్లు, ఫిబ్రవరి 12 : కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలో నిర్వహించనున్న బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం జడ్పీటీసీ నేనావత్ అనురాధ, స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చలో నల్లగొండ బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. కృష్ణాజలాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ పట్టుదలగా ఉన్నదని, చలో నల్లగొండ సభకు అధినేత కేసీఆర్ హాజరై కృష్ణా ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎండగట్టనున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, శ్రీనూనాయక్, పంతూనాయక్, రమేశ్, వెంకటేశ్, రమేశ్‌నాయక్, యాదయ్య, జగన్, రమేశ్‌నాయక్, గణేశ్‌నాయక్, అంజీయాదవ్ ఉన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : సాగునీటి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించకుండా అడ్డుకోవడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మంచాల : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నల్లగొండ బహిరంగసభను విజయవంతం చేయాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. సోమవారం మంచాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న బహిరంగసభను విజయవంతం చేసేందుకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేణుగోపాలస్వామి ఉత్సవాలు

మక్తమాదారంలో ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం

కడ్తాల్, ఫిబ్రవరి 12: మండల పరిధిలోని మక్తమాదారంలో కొలువైన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు ఆరు రోజులపాటు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం, హోమం, ధ్వజారోహణం, గరుడవాహన సేవ, కల్యాణోత్సవం, రథోత్సవం, పుష్పయాగం నిర్వహిస్తున్నామని తెలిపారు.

రేపు సామూహిక అక్షరాభ్యాసం

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 12 : వసంత పంచమిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో బుధవారం ఉదయం 11 గంటలకు సామూహిక అక్షరాభ్యాసం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవికి అభిషేకం, హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించాలని కోరారు.

కేజీబీవీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 12 : కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని నెలలుగా వేతనాలు అందక వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు

20 నుంచి లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

కడ్తాల్, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలో కొలువైన లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సోమవారం ఆలయ ప్రాంగణంలో జాతర ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ప్రజాప్రతినిధులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుంచి 26 వరకు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, బ్రహ్మాచారి, యాదయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, మల్లేశ్‌గౌడ్, హన్మానాయక్, జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, బిక్కానాయక్, సోమయ్య, రాజేశ్, అశోక్‌రెడ్డి, తరుణ్, జగదీశ్, పాండు, సేవ్యా, సక్రూ, ఆలయ అనువంశీక అర్చకులు శ్రీధర్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవో వెంకయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 12 : శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యకు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడం ఆనందదాయకమని ఎంఈవో సయ్యద్ అక్బర్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులతో కలిసి ఎంపీడీవోను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాహెర్ అలీ, బాలరాజు, దేవేందర్‌రెడ్డి, పద్మజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

చిన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీడీవో వెంకయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో శానిటైజేషన్ తప్పనిసరిగా చేయించాలని అధికారులకు సూచించారు. పదో తరగతి పరీక్షలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మోకిల గ్రామపంచాయతీలో అధికారులతో ఎంపీడీవో వెంకయ్య సమావేశం నిర్వహించి పన్నుల వసూలు సక్రమంగా జరగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సయ్యద్ అక్బర్, డాక్టర్ రేవతీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన సీఐటీయూ నాయకులు

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 12: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో మున్సిపాలిటీ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ మాట్లాడుతూ.. ఈ నెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, ప్రకాశ్ కారత్, జ్యోతిబసు, ఆటో యూనియన్ నాయకులు హరీశ్, హనుమంత్‌రెడ్డి, బాలరాజు, శంకర్‌రావు పాల్గొన్నారు.

కొత్తూరు : కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాయుడు సాయిబాబు, టీఎన్టీయూసీ మండల అధ్యక్షుడు యాదగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో అన్ని కార్మిక సంఘాలు ఈ కార్యక్రమానికి మద్దతిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పెద్దఅంబర్‌పేట : ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నరసింహ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులతో కలిసి కుంట్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మైసయ్య, జంగయ్య, నరసింహ, రవి, పోచమ్మ పాల్గొన్నారు.

మంచాల : కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణ అన్నారు. సోమవారం మంచాల మండలం బండలూమర్‌లో ఇంటింటికీ కరపత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జగన్, అంజయ్య, దర్శన్, కృష్ణ, రాములు, మల్లయ్య, నర్సమ్మ, వెంకటమ్మ, సుజాత పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పద్మశాలీలు

ఆమనగల్లు, ఫిబ్రవరి 12: పట్టణంలోని భక్త మార్కండేయ దేవస్థానంలో సోమవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ ఆలయం లో మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ప్రారంభించారు. భక్తుల సమక్షంలో డోలారోహణం నిర్వహించారు. అనంతరం పద్మశాలీ సంఘం నాయకుడు, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రవీణ్, ప్రవంతి దంపతుల ఆధ్వర్యంలో శివస్వాములకు ఆన్నదానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బాలకిష్టయ్య, సభ్యులు శ్రీను, పాలది శ్రీను, రవి, మామిడిశెట్టి రవి, యాదగిరి, మస్న అప్పి, అలివేలు, శ్రీలత, విజయ తదితరులు ఉన్నారు.

చిన్నపిల్లలకు రోగనిరోధక టీకాలు తప్పనిసరి

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 12 : చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందించే రోగనిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించేలా అధికారులు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఉపవైద్యాధికారి ధరణికుమార్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మ, తహసీల్దార్ అన్వర్, ఎంఈవో వెంకట్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవో శాంతిశ్రీలతో పాటు పలువురు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13 నుంచి 18 వరకు విటమిన్ ఏ మాత్రల పంపిణీతో పాటు ఈ నెల 20 నుంచి 27 వరకు నులిపురుగుల నివారణ మాత్రలు, అలాగే, 0-5 ఏండ్ల పిల్లలందరికీ ఈ నెల 3 నుంచి 5 వరకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి టాస్క్‌ఫోర్స్ అధికారులు, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు.

నేటి నుంచి విటమిన్-ఏ క్యాంపెయిన్

షాబాద్ : నేటి నుంచి ఈ నెల 19 వరకు జరిగే విటమిన్-ఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ అన్నారు. సోమవారం చేవెళ్ల డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విటమిన్-ఏ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ డివిజన్‌లోని ప్రతి గ్రామంలోనూ 9 నెలల నుంచి ఐదేండ్ల పిల్లలకు కార్యక్రమం నిర్వహణ, జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం ఫిబ్రవరి 20, 27వ తేదీన 1-19 ఏళ్ల పిల్లలకు మాత్రలు ఇవ్వడం, మార్చిలో జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సయన్వయ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్‌లోని అన్ని మండలాల వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉపవైద్యాధికారి ధరణికుమార్

64 కిలోల గంజాయి పట్టివేత

మాట్లాడుతున్న సీఐ లక్ష్మారెడ్డి

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలో 64 కిలోల గంజాయిని పట్టుకోవడంతో పాటు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన చిత్ర కైలాశ్ మోహితే (35), మదన్ బాలసాహెబ్ బయస్ (38), నావనాథ గణపతి చౌహాన్ (70), సుభాష్ మోహితే (15) గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. సాయంత్రం 4 గంటల సమయంలో చేవెళ్లలోని శంకర్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఒక మహిళ, ముగ్గురు వ్యక్తులు సంచులను తీసుకెళ్తున్నారు. ఆ సంచులను పోలీసులు తనిఖీ చేయగా అందులో కొన్ని బ్రౌన్ కలర్ పార్సిల్ ప్యాకెట్స్ ఉన్నాయి. వాటిని విప్పి చూడగా అందులో నిషేధిత గంజాయి ఉండడంతో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 64 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.16లక్షలు, రెండు సెల్‌ఫోన్ల విలువ రూ.10వేలు ఉంటుంది. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వీరబ్రహ్మం, హెడ్ కానిస్టేబుల్ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకే కరాటే ఓ దోహదం

కరాటేలో బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థిని ప్రసన్నవాణిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమాదేవి

మొయినాబాద్, ఫిబ్రవరి 12: బాలికల ఆత్మరక్షణకు కరాటే ఓ ఆయుధంలాంటిదని తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. మండల పరిధిలోని తోలుకట్టా గ్రామ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రసన్నవాణి కరాటేలో బంగారు పతకం కైవసం చేసుకున్నది. వికారాబాద్ పట్టణంలో జరిగిన నేషనల్ కరాటే కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహించారు. ప్రసన్నవాణి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, సర్టిఫికెట్‌ను పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ కల్పన, అమరావతి, అనిత, శ్వేత, కృష్ణవేణి, ఇందిర, లావణ్య, కవిత, పద్మ, సంధ్య, లక్ష్మి, జ్యోతి, సోనా, తులసి, పీఈటీ ప్రత్యూష ఉన్నారు.

సైన్స్ పోటీల్లో రాయపోల్ విద్యార్థిని ప్రతిభ

యామినిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 12 : నేషనల్ సైన్స్‌డే సందర్భంగా సోమవారం హయత్‌నగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ పోటీల్లో ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్ యామిని ఈ వేస్టేజ్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై ప్రయోగం నిర్వహించి జిల్లాస్థాయిలో మూడో బహుమతి అందుకున్నది. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం విద్యార్థినిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేశ్‌గౌడ్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు

ఆమనగల్లు, ఫిబ్రవరి 12: అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సోను కరాటే అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మూడో ఇంటర్నేషనల్ ఓపెన్ ఆల్ స్టల్స్ కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్‌లో ఈ విద్యార్థులు గోల్డ్ మెడల్ పతకాలు సాధించినట్లు అకాడమీ మాస్టర్ సోను తెలిపారు. ఈ పోటీల్లో చరణ్, ధార్విక, అశోక్, చర్రి, పూజ, ప్రణవి, పూజిత, రితికా గోల్డ్ మెడల్స్ సాధించగా, కాటిక సిరి, యాసిన్, అక్షిత, పూజ, శ్రీనిహారిక, భువనేశ్వరి సిల్వర్ పతకాలు సాధించినట్లు మాస్టర్ సోను తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి తదితరులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 12 : మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్లు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పెద్దఅంబర్‌పేట ఏడో వార్డు పరిధి అశోక్‌రెడ్డి కాలనీలో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశలవారీగా వార్డులో ప్రగతి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. సకాలంలో పనులు పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచనలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అరవింద్ (ఫైల్)

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 12 : ఆగి ఉన్న కారును ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మోకిల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వీరబాబు కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన అరవింద్ (23), అతడి స్నేహితుడు శ్రీకాంత్ (26) కలిసి ఆదివారం నగరానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి శంకర్‌పల్లికి వస్తుండగా మోకిల గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంకు ఎదుట నిర్లక్ష్యంగా నిలిపిన కారును వెనుక నుంచి వచ్చి బలంగా ఢీకొట్టడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నగరానికి తరలించగా సోమవారం అరవింద్ మృతి చెందినట్లు, శ్రీకాంత్ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఇబ్రహీంపల్లిలో రైతులకు అవగాహన

కుసుమ పంటను పరిశీలిస్తున్న ఏవో తులసి, ఏఈవో వరుణ్

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 12 : టీఎస్ఎఫ్-87 తెల్లకుసుమ మినీ కిట్ వెరైటీని రైతులు వాడాలని మండల వ్యవసాయ అధికారి తులసి అన్నారు. విత్తన పరిశోధనలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఇబ్రహీంపల్లిలో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన టీఎస్ఎఫ్-87 తెల్లకుసుమ మినీ కిట్ వెరైటీ, పదేండ్ల క్రితం రిలీజ్ చేసిన ఐఎస్ఎఫ్ - 764 చెక్ వెరైటీల మధ్య వ్యత్యాసాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు వరుణ్, రమేశ్, రైతులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సూర్యనమస్కారాలపై విద్యార్థులకు పోటీలు

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 12 : ఫరూఖ్ నగర్ మండలంలోని రాయికల్ ఉన్నత పాఠశాలలో రథసప్తమి సందర్భంగా సోమవారం హెచ్ఎం జయమ్మ విద్యార్థులకు యోగాలో ముఖ్యమైన సూర్యనమస్కార పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ సూర్యనమస్కారాలు చేస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గ్యాస్‌డీలర్లతో ప్రత్యేక సమావేశం

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 12 : రంగారెడ్డి జిల్లా గ్యాస్‌డీలర్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునందన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి జిల్లాలోని గ్యాస్ డీలర్లందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

బాధిత కుటుంబానికి రూ.20వేల నగదును అందజేస్తున్న శ్రీకాంత్ రెడ్డి

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 12: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన చేవెళ్లలో జరిగింది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. చేవెళ్లకు చెందిన సొన్నాయి శ్రీనివాస్, భార్య రాధిక ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. రాధిక చేవెళ్లలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పని చేస్తున్నది. సోమవారం ఉదయం పిల్లలను పాఠశాలకు పంపి తిరిగి వచ్చేసరికి ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి మంటలను చల్లార్చారు. అప్పటికే ఇంట్లో ఉన్న సామగ్రితో పాటు ఫ్రిజ్, బట్టలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. వారి పరిస్థితిని గమనించి చేవెళ్లకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి రూ.20వేలు, వేంకటేశ్వర ఆలయ పూజారి శ్రీకాంత్, శ్రీపాద్ రూ.10 వేలు, మాజీ వార్డు సభ్యుడు స్వరూప రూ.5 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.

ముగిసిన తారామతిపేట ప్రీమియర్ లీగ్ టోర్నీ



విజేత జట్టుతో ఎంపీటీసీ వెంకటేశ్‌యాదవ్, ఇతర ప్రతినిధులు, నిర్వాహకులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 12: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తారామతిపేట ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్‌యాదవ్ అన్నారు. తారామతిపేట ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) పేరుతో రెండునెలల పాటు నిర్వహించిన మెగా టోర్నీ ముగిసింది. టోర్నీ విజేత శివశక్తి టీం, రన్నరప్ వీర సావర్కర్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌యాదవ్ మాట్లాడుతూ.. క్రీడలు పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. విజేతలకు బహుమతిగా ఎంపీటీసీ రూ.లక్ష నగదు అందజేయగా, రన్నర్ జట్టుకు నల్లంగాళ్ల మధు రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూల మహేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోశిక నర్సింహ, పలువురు దాతలు, నిర్వాహకులు వీ శివ, డీ సతీశ్, బీ శివరాం, బీ శివ, ఏ వెంకటేశ్, బీ భాను, డీ రాకేశ్, ఏ శ్రీకాంత్, వీ యోగి, కే చిన్న, వీ యోగి, కే చిన్న, బీ భానుచందర్, ఎం రిషి తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు ఇచ్చాకే నియామకాలు చేపట్టాలి

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు

మొయినాబాద్, ఫిబ్రవర